రాఘవరావు కుర్చీలోంచి లేచి గొంతు సవరించు కున్నాడు. అక్కడ ఉన్న అతని సహోద్యోగులు అంతా ఎంతో విశ్రబ్ధంగా కూర్చున్నారు. 'అతనేం చెప్తాడో'నన్న ఉత్కంఠ వారిలో కన్పిస్తోంది.

"...మిత్రులందరికీ నమస్కారాలు. నా జీవితంలో యిలాంటిరోజు యింత తొందరగా వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదు మిమ్మల్ని ప్రతిరోజూ కలుసుకునే అదృష్టం మరి నాకు లేదు.

పల్లా మోహన్ బాబు

# రిటైర్ మెంట్

అయినా తప్పదు! ప్రతి ఒక్క ఉద్యోగీ ఎప్పుడో ఒకప్పుడు 'రిటైర్' కాక తప్పదు. నావంతు ఈ రోజు వచ్చింది. అంతే! ఇప్పుడు నా గురించి మాట్లాడిన మిత్రులు అనవసరంగా నన్ను పొగిడారేమో నన్పిస్తోంది. రైల్వేగార్డుగా కాక, యూనియన్ సెక్రెటరీగా నేనెంతో సేవ చేశానని వారన్నారు. నిజానికది సేవకాదు. గార్డుగా పనిచేసినందుకు ప్రతి నెలా జీతం తీసుకున్నాను. మీ అందరి సహకారంతో సెక్రెటరీగా పోరాటాలు సాగించి ఫలితాలు మీ అందరితోపాటు నేనూ పొందాను. అయినా వీటితో నాకు సంతృప్తి కలగలేదు.

**కళ్ళల్లో నీళ్ళు......**

అందరూ ముక్త కంఠంతో, 'గార్డు రాఘవరావు వర్ధిల్లాలి' అని అరిచారు. వాళ్ళ కేకలముందు ట్రెయిన్ కూత కూడ వినిపించలేదు. ఇంక రాబోయేది తన స్టేషన్...... 'డెస్టినేషన్'!



"ఇంకా మనం సాగించవలసిన పోరాటాలు, సాధించవలసిన విజయాలూ ఎన్నో ఉన్నాయి ఉదాహరణకి 'రిటైర్' అయిన ఉద్యోగి పిల్లల్లో ఒకరికి అర్హతల బట్టి ఉద్యోగం యివ్వడంలాంటివి. ఈ అనివాయితీని భారతరైల్వేలు సరిగ్గా అమలజరపటం లేదు. దీని కోసం మనం అంతా.... సారీ మీరంతా కలిసి పోరాటం సలపాలి!

"ముప్పై అయిదేళ్ళ క్రితం నేను చిన్న ఉద్యోగిగా రైల్వేలో చేరాను. ఆలా అంచె లంచెలగా పెరిగి యిలా గార్డునయ్యాను నేను ఎప్పుడూ జీవితంలో దేని గురించీ అనవసరంగా 'వర్రీ' కాలేదు. నన్ను ఎప్పటికప్పుడు ఆ భగవంతుడే ఆదుకునేవాడు. అందుకే 'రేపటి నుంచీ ఎలాగ?' అన్న ప్రశ్న యిప్పుడు నాకు తలెత్తనేలేదు. అయినా 'గత యిరవై ఏళ్ళుగా జెండా ఊపుతున్న చేతులకు, మరి రేపట్నించి పని ఉండదు' అన్న భావన నన్ను అమితంగా కలిచివేస్తోంది. నా గుండెల్ని పిండేస్తోంది. అందుకే నాకు మాటలు రావటంలేదు. మీ అందరి జీవితాలూ ఆనందంగా సాగాలని ఆశిస్తూ, మీరు ఇన్నాళ్ళూ అండగా నిలిచి నాకు అన్ని విషయాలలో సహకరించినందుకు కృతజ్ఞతలు అందజేస్తూ, మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను...."

అని కుర్చీలో కూర్చున్నాడు రాఘవరావు ఆ ఆఖరిమాటలు అంటున్నప్పుడు ఆయన గొంతు బొంగురుపోవడం, కళ్ళల్లో నీళ్ళు తిరగడం వంటివి అక్కడ అందరూ గమనించకపోలేదు. అక్కడ వాతావరణం చాలా గంభీరంగా మారింది. ఇంక స్టేషన్‌లో రైలు బయలుదేరడానికి సిద్ధంగా వుంది.

అందరూ హడావుడిగా లేచి రాఘవరావు వెంట నడిచి ట్రెయిన్ దగ్గరకు వెళ్ళారు.

ఆ స్టేషన్‌లో రైలు అరగంట ఆగుతుంది. అందుకే అక్కడ స్టాఫ్ అంతా ఆ పార్టీ అరేంజ్ చేశారు.

ఆరోజే రాఘవరావు ఉద్యోగ జీవితంలో ఆఖరి రోజు. అందుకే ఆయనకా వీడ్కోలు, అభినందన, సత్కారం!

ప్రయాణీకుల హడావుడి, టీ అమ్ముతున్న కుర్రాళ్ళ కేకలు, తాను విజిల్ వేయడం, జెండా ఊపడం, రైలు కదలడం.... ఇవన్నీ మరి రేపట్నించి ఉండవు.

రాఘవరావు హృదయం బరువెక్కింది.

మౌనంగా తన పెట్టెలోనికి వెళ్ళాడు.

బయట ప్లాట్‌ఫారం మీద అందరూ కన్నీళ్ళతో నిల్చున్నారు. టైమయింది. విజిల్ వేశాడు. కాని మునుపటి శబ్దం రాలేదు. ఆ విజిల్ కూడా డల్‌గా సౌండ్‌లెస్‌గా అనిపించింది అందరికీ. జెండా మెకానికల్‌గా ఊపాడు. రైలు కదిలింది భారంగా. రాఘవరావుకి స్టేషన్ దూరమైపోతోంది. అక్కడి మనుషులు మసక మసకగా మారిపోతున్నారు.

రైలు వేగం పుంజుకుంది.

నెమ్మదిగా తన సీట్లో కూర్చున్నాడు. అతని మస్తిష్కం ఆలోచనలతో వేడెక్కిపోతోంది.

కిటికీలోంచి బయట ప్రపంచం తనను వీడి పారిపోతున్నట్లనిపిస్తోంది ఎందుకో రాఘవరావుకళ్ళకి. ఈ అనుభవం గత ఇరవై ఏళ్ళుగా పాతదే అయినా, ఈ రోజెందుకో కొత్తగా అన్పిస్తోందతనికి.

'రేపట్నుంచి మరి 'ఇది' ఉండదు అని తెలిసిన రోజునగాని, ఆ 'ఇది'కి ఉన్న విలువ తెలిసిరాదు'- అనుకుని నవ్వుకున్నాడు రాఘవరావు తనలోనే.

తాను ఇందాక చెప్పిన మాటలు తనచెవుల్లో గింగురుమంటున్నాయి. తాను ఎంత ధీమాగా బ్రతుకు గడుపుతున్నప్పటికీ, భవిష్యత్తు ఓ పెద్ద సమస్యై తనని వెక్కిరిస్తోంది.

ఇకమీద వచ్చే పెన్షన్ తన కుటుంబానికి సరిపోదు. 'గ్రాడ్యుయేట్' అయి నిరుద్యోగిగా ఉన్న పెద్ద కొడుకూ డిగ్రీ చదువుతున్న చిన్న కొడుకూ, భార్య, ఇతర ఇబ్బందులూ-అన్నీ కలిపి ఒక్కసారిగా తనమీదకి దాడి చేస్తున్నట్లనిపించింది రాఘవరావుకి

మనసుని ఎంత 'కంట్రోల్' చేసుకుందామన్నా సాధ్యపడడం లేదు.

తనకి ఆ భగవంతుని సాయం ఉండనే ఉంది కదా! అదే లేకపోతే ఆ రోజే తను అంతమైపోయి ఉండవలసింది ఆ రామారావుకి బదులుగా.

ఆరోజు ఉదయం ఎనిమిది గంటలకే డ్యూటీ వుంది. అంచేత హడావుడిగా బయల్దేరి ఏడున్నరకు స్టేషన్‌కి వచ్చాడు రాఘవరావు. ట్రెయిన్ బయల్దేరడాని కింకా పది నిముషాలు వ్యవధి ఉంది. స్టేషన్ మాస్టరూ, తనూ ఏదో పిచ్చాపాటి మాట్లాడుతూండగా తన పెద్ద కొడుకు రాము పరుగెత్తుకుంటూ వచ్చాడు.

"నాన్నా! అమ్మ ఇంట్లో

సడెన్' గా పడిపోయింది. మాటలు రావడంలేదు" అన్నాడు రాము కంగారుగా.

ఒళ్ళు జల్లుమంది రాఘవరావుకి. ఏం చేయాలో తోచలేదతనికి.

"ఏం ఫర్వాలేదు, రాఘవరావు గారూ! మీరు వెంటనే ఇంటికి వెళ్ళండి. నేను గార్డు రామారావు గారిని ఈ బండికే వెళ్ళమని 'రిక్వెస్ట్' చేస్తాను" అన్నాడు స్టేషన్ మాస్టర్.

పరుగున ఇంటికి వెళ్ళాడు రాఘవరావు.

అప్పటికే డాక్టర్ ఇంటిదగ్గరున్నాడు.

"మరేమీ ఫర్వాలేదండీ! కాస్త బీపీ ఎక్కువైంది. అంచేత కళ్ళు తిరిగి 'రీలింగ్' వచ్చింది. ఏం భయంలేదు. ఈ మందులు వాడండి" అని చేతిలో ఓ చీటీ ఉంచి ఫీజు తీసుకుని వెళ్ళిపోయాడు డాక్టర్.

మంచంమీద నీరసంగా పడి వున్న భార్య ముఖంలోకి చూస్తుంటే ఏడుపొచ్చింది రాఘవరావుకి. వెంటనే తన పెద్ద కొడుక్కి డబ్బిచ్చి మందులకోసం పంపాడు.

ఆ మర్నాడే తనకో ఘోరమైన వార్త తెలిసింది. ఆ ముందు రోజు తను వెళ్ళవలసిన ట్రైన్కి ఏక్సిడెంట్ అయిందనీ, తన బదులు డ్యూటీకి వెళ్ళిన రామారావు ఆ ప్రమాదంలో చనిపోయాడని....

ప్రపంచం గిర్రున తిరిగింది రాఘవరావుకి.

తానే రామారావు పాలిటి మృత్యుదేవతగా మారానన్న 'గిల్టీ ఫీలింగు'తో వాళ్ళింటికి పరిగెత్తాడు రాఘవరావు.

అప్పుడు రామారావు భార్య విషాదవదనంతో తనవేపు చూసిన చూపు తన జీవితంలో మర్చిపోలేనిది!

"మా ఆయన్ని మృత్యుముఖంలోకి నీవే పంపావ్. ఇదంతా నీవల్లే. దీనికి కారణం నువ్వే" అని చెప్పకనే ఆమెకళ్ళు చెప్తున్నట్లు అనిపించిందతనికి.

'దీనినే విధి, కర్మ అంటారు కాబోలు!' అనుకున్నాడు రాఘవరావు.

అప్పట్నించీ 'ఏదీ మన చేతిలో లేదు' అన్న ఫిలాసఫీతో తను గడపడం ప్రారంభించాడు.

ఇంతలో ఒక్క కుదుపుతో ట్రైన్ రామవరం స్టేషన్లో ఆగింది.

తన కంపార్టుమెంట్ దగ్గరకి చాలామంది 'రైల్వేస్టాఫ్' దండలు పట్టుకుని పరుగెత్తి వచ్చారు.

"ఏమిటిదంతా!" అన్నాడు రాఘవరావు క్రిందకి దిగి.

"ఈ రోజే కదా సార్, 'మీ లాస్ట్ వర్కింగ్ డే.' అంచేత ఏదో మా సంతృప్తి" అని స్టేషన్ మాస్టర్ ముందుగా రాఘవరావు మెళ్ళో దండ వేశాడు. అందరూ చప్పట్లు చరిచారు. వరుసగా అందరూ దండలు వేశారు. స్వీట్స్ చేతిలో ఉంచారు. వాళ్ళ అభిమానానికి ఉబ్బి తబ్బిబ్బైపోయాడు రాఘవరావు.

"మీకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియడంలేదు. ఈ అభిమానం, ఆప్యాయత కలకాలం ఉండాలని ఆశిస్తున్నాను" అన్నాడు రాఘవరావు గంభీరంగా.

మళ్ళీ విజిల్ వేయడం, జెండా ఊపడం, రైలు కదలడం, మళ్ళీ గుండెల్లో గుబులు, ఏదో అవ్యక్తమయిన బాధ, ఆవేదన.

తాను హఠాత్తుగా ఒంటరి వాడినయినట్లు పక్కన ఉన్న దండలు వెక్కిరిస్తున్నట్లున్నాయి. ఈరోజెందుకో భయం, ఒంటరితనం, దిగులు, వార్ధక్యం ఒక్కసారిగా తనమీద పడినట్లు అన్పిస్తోంది. ఇహ ఈ ఆలోచనలకి స్వస్తిచెప్పి రాబోయే రోజులకి ఓ 'ప్లాన్' వేసుకోవాలి అన్పించింది అతనికి.

ఈ రోజెందుకో భయం, ఒంటరితనం, దిగులు, వార్ధక్యం ఒక్కసారిగా తనమీద పడినట్లు అన్పిస్తోంది. ఇహ ఈ ఆలోచనలకి స్వస్తి చెప్పి రాబోయే రోజులకి ఓ ప్లాన్ వేసుకోవాలి అన్పించింది అతనికి.

వెంటనే జేబులోంచి ఓ తెల్ల కాగితంతీశాడు. పెన్నుతో లెక్కలు వేయడం ప్రారంభించాడు. తనకి ఓ పాతికవేలు రావచ్చు దానిలో ఓ యిరవై వేలు బ్యాంకులో వేస్తే, నెల నెలా వడ్డీ వస్తుంది. ఆపై పెన్షన్ ఓ మూడు వందలదాకా రావొచ్చు. ఈ రెండింటితో కాలక్షేపానికి లోటులేదు.

కాని పెద్ద కొడుక్కి ఉద్యోగం లేదన్న ఆలోచన రావడంతో, అతని మనస్సు కలుక్కుమంది. అదృష్టం బావుంటే మరికొద్ది రోజుల్లో అతనికి రైల్వేలో ఉద్యోగం రావచ్చు. అప్పటికే అతను రైల్వే సర్వీస్ కమిషన్ పరీక్ష పాసయ్యాడు కూడా!

మరి కొంతసేపటికి మరో స్టేషన్ వచ్చింది

అందరూ ముక్త కంఠంతో,

"గార్డు రాఘవరావు వర్ధిల్లాలి" అని అరిచారు. వాళ్ళ కేకలముందు ట్రెయిన్ కూత కూడా విన్పించ లేదు ఇంక రాబోయేదే తన స్టేషన్.....'డెస్టినేషన్!'

అంటే తన చేతిలో ఉన్న జెండాకి, తనకి రుణం తీరిపోయే సమయం!

ప్లాట్‌ఫారం మీద నడుస్తూనే, నెమ్మదిగా కదులుతున్న ట్రెయిన్ పక్కగా జెండా ఊపుతున్నాడు రాఘరావు.

కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరుగు తున్నాయి.

ట్రెయిన్ నెమ్మదిగా కదు ల్తోంది.

వెనక స్టాఫ్ జయజయ నాదాలు!

తన కంపార్ట్‌మెంట్ రాడ్ అందుకో బోయాడు రాఘవరావు అంతే!

"అమ్మా!" అన్న కేక!

అంతలో కోలాహలం! రైలు ఆగడం అందరూ పరుగున అక్క డికి వెళ్ళడం!

అప్పటికే రాఘవరావు శరీరం ట్రెయిన్‌కీ ప్లాట్‌ఫారం గట్టుకీ మధ్య కొట్టుకుని నలిగి పోవడం జరిగిపోయింది.

ఆగిపోయిన ట్రెయిన్‌లోంచి డ్రైవర్, టీసీలు కొందరు ప్రయా ణీకులు పరుగునవచ్చి అక్కడ మూగారు.

"పాపం! ఆయన జీవితంలో ఇదే ఆఖరి రోజన్నమాట!" అన్నాడు ఓ టీసీ దుఃఖం నిండిన కంఠంతో.

"ఈ ప్రపంచంలోంచే దూరం అయ్యారు పాపం" అన్నాడు డ్రైవర్ బాధను గొంతులో వింపుకుని.

అందరూ రాఘవరావు శవాన్ని గార్డు పెట్టెలోనికి ఎక్కించారు.

పై అధికారుల అనుమతి లేకుండా, శవాన్ని ఎక్కించకూడ దని వారికి తెలుసు. ఐనా తమ నాయకుని కడసారి వీడ్కోలు ముందు, అవి సర్వసాధారణంగా వారికి కనిపించాయి. అందుకే వాటిగురించి వాళ్ళు ఆలోచించలేదు.

అతని శవంమీద దండలు వేశారు. జెండా అతనిమీద వేసి కప్పారు. ట్రెయిన్ కదిలింది భారంగా.

* * *

మరో వారం రోజుల తర్వాత, చనిపోయిన గార్డు రాఘవరావు పెద్ద కొడుకు రామూని, రైల్వే ఉద్యోగిగా నియమిస్తూ భారత రైల్వే ఉత్తర్వులు జారీచేసింది. •